ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 01.06.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు మయన్మార్ అధ్యక్షుడు U Min Aung Hlaing తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ ఆస్ట్రేలియా రక్షణ మంత్రి Richard marlesతో సమావేశమవుతారు.
2. వ్యవసాయానికి సంబంధించి రైతులకు తాజా సమాచారం అందించే ఖేత్ బచావ్ ప్రచార కార్యక్రమాన్ని వ్యవసాయ మంత్రి శివ రాజ్ సింగ్ చౌహాన్ ఈ రోజు ప్రారంభిస్తారు.
3. 10 రాష్ట్రాలలో 24 రాజ్యసభ స్థానాలకు ద్వైవార్షిక ఎన్నికలకు నోటిఫికేషన్ ఈరోజు వెలువడుతుంది.
4. ఐపీఎల్ క్రికెట్ లో నిన్న అహ్మదాబాద్ లో జరిగిన ఫైనల్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు గుజరాత్ టైటాన్స్ పై 5 వికెట్ల తేడాతో గెలిచి వరుసగా రెండో సారి టైటిల్ గెలుచుకుంది.

------------------------------

**REV. PM - MYANMAR PREZ TALKS**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు న్యూఢిల్లీలో మయన్మార్ అధ్యక్షుడు యు మిన్ ఆంగ్ హ్లైంగ్‌తో చర్చలు జరపనున్నారు. ఇరు దేశాల మధ్య ఉన్న చారిత్రక, సాంస్కృతిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంపై ఈ చర్చలు సాగనున్నాయి. భద్రత, కనెక్టివిటీతో సహా మయన్మార్ భారతదేశం మధ్య ఉన్న అన్ని రకాల ద్వైపాక్షిక సంబంధాలు ఈ చర్చల సందర్భంగా ప్రస్తావనకు రానున్నాయి. భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్

నిన్న సాయంత్రం న్యూఢిల్లీలో పర్యటనకు వచ్చిన మయన్మార్ అధ్యక్షుడితో సమావేశమయ్యారు. అలాగే అధ్యక్షుడు యు మిన్ ఆంగ్ హ్లైంగ్ మయన్మార్-ఇండియా బిజినెస్ ఫోరంలో ప్రసంగించారు. ఐదు రోజుల భారత పర్యటన నిమిత్తం మయన్మార్ అధ్యక్షుడు శనివారం బీహార్‌లోని గయకు చేరుకున్నారు. ఆయన వెంట పలువురు క్యాబినెట్ మంత్రులు, ఉన్నతాధికారులు  వ్యాపార ప్రముఖులతో కూడిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం కూడా వచ్చింది. ఆయన ప్రస్తుత పదవిలో భారతదేశానికి రావడం ఇదే మొదటిసారి. మయన్మార్ అధ్యక్షుడు వ్యాపార, పారిశ్రామిక రంగాల ప్రముఖులతో పరస్పర చర్చలు  క్షేత్రస్థాయి పరిశీలనల కోసం రేపు ముంబైకి కూడా వెళ్లనున్నారు. మయన్మార్ అధ్యక్షుడు ఈరోజు సాయంత్రం రాష్ట్రపతి భవన్‌లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశం కానున్నారు. జాతీయ రాజధానిలోని రాయ్ పిథోరా సాంస్కృతిక సముదాయంలో ఏర్పాటు చేసిన "ది లైట్ అండ్ ది లోటస్: రెలిక్స్ ఆఫ్ ది అవేకెన్డ్ వన్" ప్రదర్శనను కూడా ఆయన సందర్శించనున్నారు. గౌతమ బుద్ధునికి సంబంధించిన పవిత్రమైన పిప్రాహ్వా అవశేషాలతో పాటు, వాటితో ముడిపడి ఉన్న అత్యంత ముఖ్యమైన పురాతన వస్తువులను ఈ ప్రదర్శనలో ప్రదర్శిస్తున్నారు. భారతదేశానికి చెందిన "నైబర్‌హుడ్ ఫస్ట్" (పొరుగు దేశాలకు తొలి ప్రాధాన్యత), "యాక్ట్ ఈస్ట్"  "మహాసాగర్" విధానాల కలయికలో మయన్మార్ కీలక స్థానంలో ఉంది. అధ్యక్షుడు యు మిన్ ఆంగ్ హ్లైంగ్ అధికారిక భారత పర్యటన ఇరు దేశాల మధ్య ఉన్న బహుముఖ సంబంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు మరింతగా విస్తరింపజేస్తుందని భావిస్తున్నారు.

**NSD**

**-------------------------**

**INDIA-AUSTRALIA DEFENCE MINISTERS DIALOGUE**

భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్  ఆస్ట్రేలియా ఉప ప్రధాన మంత్రి, రక్షణ మంత్రి రిచర్డ్ మార్లెస్ ఈరోజు న్యూఢిల్లీలో జరిగే రెండవ భారత్-ఆస్ట్రేలియా రక్షణ మంత్రుల చర్చల సమావేశానికి సంయుక్తంగా అధ్యక్షత వహించనున్నారు. ఈ చర్చల సందర్భంగా రక్షణ, భద్రతా రంగాలలో సహకారాన్ని బలోపేతం చేయడం, ఉమ్మడి సైనిక సామర్థ్యాలను

మెరుగుపరచడం ఉమ్మడి అభివృద్ధి, సంయుక్త ఉత్పాదన అవకాశాలతో కూడిన పారిశ్రామిక భాగస్వామ్యాన్ని పెంపొందించడంపై ప్రధానంగా దృష్టి సారించనున్నట్లు రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ సమావేశం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక రక్షణ సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని, వ్యూహాత్మక విశ్వాసాన్ని సహకారాన్ని పెంచుతుందని, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో స్థిరత్వం భద్రతను ప్రోత్సహిస్తుందని, అలాగే రక్షణ, భద్రతా రంగాలలో సరికొత్త సహకార రంగాలను గుర్తిస్తుందని భావిస్తున్నారు.

**NSD**

------------------------

**WB - CABINET EXPANSION**

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి ఈరోజు తన మంత్రివర్గాన్ని విస్తరించనున్నారు. ముప్పై ఐదుగురు కొత్త మంత్రులు మంత్రిమండలిలోకి చేరనున్నారు. ప్రమాణ స్వీకార మహోత్సవం ఉదయం 11 గంటలకు లోక్ భవన్‌లో జరగనుంది. మే 9న ఐదుగురు క్యాబినెట్ మంత్రుల ప్రధాన బృందంతో బాధ్యతలు స్వీకరించిన అధికారి నేతృత్వంలోని ప్రభుత్వం, ఈ కొత్త చేరికలతో మరింత విస్తరించనుంది. ఈ విస్తరణతో రాష్ట్ర క్యాబినెట్ మొత్తం బలం 41కి పెరుగుతుంది. ఇది 294 మంది సభ్యులు గల పశ్చిమ బెంగాల్ అసెంబ్లీకి రాజ్యాంగబద్ధంగా నిర్దేశించిన 15 శాతం పరిమితికి లోబడే ఉంటుంది.

**NSD**

------------------------

**Shivraj Singh Chouhan**

కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు మధ్యప్రదేశ్‌లోని రైసెన్ జిల్లా నుండి "ఖేత్ బచావో అభియాన్"ను ప్రారంభించనున్నారు. నెల రోజుల పాటు సాగే ఈ ప్రచారం జూన్ 30వ తేదీ వరకు కొనసాగుతుంది. ఎరువుల సమతుల్య విచక్షణాయుత వినియోగం, వాతావరణ సవాళ్లను దృష్టిలో ఉంచుకుని రైతులకు సకాలంలో సలహాలు అందించడం, పంచాయతీ స్థాయిలో చురుకైన భాగస్వామ్యం ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను నేరుగా గ్రామాలకు చేరవేయడంపై ఈ ప్రచారం ప్రధానంగా దృష్టి సారిస్తుంది.ఈ

ప్రచార ప్రారంభానికి ముందు, ఇందులో భాగస్వాములు కావాలని కోరుతూ శ్రీ చౌహాన్ అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మాట్లాడారు. ఈ చొరవలో చేరాలని ఆయన కేంద్ర మంత్రులను ఇతర ప్రజాప్రతినిధులను కూడా అభ్యర్థించారు. అలాగే, ఆయన కృషి విజ్ఞాన కేంద్రాలు, ఐసిఎఆర్ సంస్థలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సీనియర్ వ్యవ ノ ‾యాధికారులతో వర్చువల్ విధానంలో సంభాషించారు; ప్రజల భాగస్వామ్యంతో ఈ ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్లాలని వారిని కోరారు.

**NSD**

------------------------

**RAJYA SBHA ELECTION**

పది రాష్ట్రాల నుండి 24 రాజ్యసభ స్థానాల ద్వైవార్షిక ఎన్నికల నోటిఫికేషన్ ఈరోజు విడుదల కానుంది. ఆంధ్రప్రదేశ్, గుజరాత్ కర్ణాటకల నుండి చెరి నాలుగు స్థానాలు, రాజస్థాన్ మధ్యప్రదేశ్‌ల నుండి చెరి మూడు స్థానాలు, జార్ఖండ్ నుండి రెండు స్థానాలు, అలాగే మణిపూర్, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్ మిజోరాంల నుండి చెరి ఒక స్థానానికి ఈ ఎన్నికలు జరగనున్నాయి. మాజీ ప్రధానమంత్రి, జెడి(ఎస్) నేత హెచ్. డి. దేవెగౌడ, కేంద్ర మంత్రులు బిజెపి నాయకులు జార్జ్ కురియన్, రవ్‌నీత్ సింగ్, రాజ్యసభ ప్రతిపక్ష నాయకుడు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఈ నెలతో తమ పదవీకాలాన్ని పూర్తి చేసుకోనున్న సభ్యులలో ఉన్నారు.

**NSD**

------------------------

**Mahayuti Alliance**

మహారాష్ట్రలో అధికార మహాయుతి కూటమి రాబోయే 17 స్థానాల శాసనమండలి ఎన్నికలకు సంబంధించి సీట్ల పంపకాల ఫార్ములాను ఖరారు చేసింది. ఈ ఒప్పందం ప్రకారం, బిజెపి 11 స్థానాల్లో, శివసేన 4 స్థానాల్లో, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) 2 స్థానాల్లో పోటీ చేయనున్నాయి. అంతకుముందు, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ (ఎమ్‌విఎ) 17 స్థానాలకు గాను 15 స్థానాల కేటాయింపును ప్రకటించింది; ఇందులో కాంగ్రెస్ 8 స్థానాల్లో, శివసేన

(యుబిటి) 4 స్థానాల్లో, శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపి 3 స్థానాల్లో పోటీ చేయనున్నాయి. మిగిలిన నాసిక్ నాందేడ్ స్థానాలపై చర్చలు ఇంకా కొనసాగుతున్నాయి. శాసనమండలి ఎన్నికలకు నామినేషన్లు దాఖలు చేయడానికి ఈరోజే చివరి రోజు.

**NSD**

------------------------

**SUMAN KALYANPUR DIES**

ప్రముఖ గాయని సుమన్ కళ్యాణ్‌పూర్ నిన్న ముంబైలోని ఆమె నివాసంలో కన్నుమూశారు. ఆమె వయసు 89 సంవత్సరాలు. 1950ల నుండి 1970ల వరకు సినిమా సంగీత స్వర్ణయుగంలో హిందీ, మరాఠీ అనేక ఇతర భారతీయ భాషలలో ఆమె పాడిన పాటల ద్వారా ఈ సీనియర్ గాయని మంచి గుర్తింపు పొందారు. జనవరి 28, 1937న బంగ్లాదేశ్‌లోని ఢాకాలో జన్మించిన ఆమె స్వరం లతా మంగేష్కర్ స్వరానికి చాలా దగ్గరగా ఉండేది, దీనివల్ల చాలా మంది శ్రోతలు ఆమె పాటలను లతాజీ పాడినవిగా భావించి పొరబడేవారు. 1950ల మధ్యకాలంలో ఆమె హిందీ చిత్రసీమలో అరంగేట్రం చేసారు, ఆపై లెజెండరీ కంపోజర్లు గాయకులతో, ముఖ్యంగా మహమ్మద్ రఫీతో కలిసి వందలాది పాటలను రికార్డ్ చేశారు. ఆమె అత్యంత ప్రసిద్ధ పాటలలో "ఆజ్‌కల్ తేరే మేరే ప్యార్ కే చర్చా", "నా నా కర్కే ప్యార్" "తుమ్నే పుకారా ఔర్ హమ్ చలే ఆయే" వంటివి ఉన్నాయి. మరాఠీ సంగీతానికి కూడా ఆమె విశేష సహకారం అందించారు. సుమన్ కళ్యాణ్‌పూర్ మృతి పట్ల మహారాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రులు ఏకనాథ్ షిండే సునేత్రా పవార్, అలాగే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు; సంగీత రంగానికి ఆమె చేసిన సేవలను కొనియాడుతూ వారు తమ సోషల్ మీడియా పోస్ట్‌లలో శ్రద్ధాంజలి ఘటించారు.

**NSD**

------------------------

**EBOLA – RECOVERY**

డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో అరుదైన ఎబోలా వైరస్ రకం నుండి ఐదుగురు రోగులు పూర్తిగా కోలుకున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ అధినేత ప్రకటించారు. ప్రస్తుతం వ్యాప్తి చెందుతున్న ఎబోలా మహమ్మారికి కేంద్ర బిందువుగా ఉన్న తూర్పు బునియా నగర పర్యటన సందర్భంగా కొత్త ఎబోలా చికిత్స కేంద్రాన్ని ప్రారంభిస్తూ డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ ఈ విషయం వెల్లడించారు. ఈ వ్యాధి వ్యాప్తిని అరికట్టడంలో సమాజ భాగస్వామ్యం కీలక పాత్ర పోషిస్తుందని కూడా ఆయన చెప్పారు.

**NSD**

------------------------

**BADMINTON--SINGAPORE-OPEN-2026**

బ్యాడ్మింటన్‌లో భారత జోడీ సాత్విక్‌సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టి జోడీ ఈరోజు సింగపూర్ ఓపెన్ పురుషుల డబుల్స్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఫైనల్‌లో ఈ జోడీ 18-21, 21-17, 21-16 తేడాతో ఇండోనేషియాకు చెందిన ముహమ్మద్ షోహిబుల్ ఫిక్రి, ఫజర్ అల్ఫియాన్ ద్వయంపై విజయం సాధించి, రెండేళ్లలో తమ మొదటి టైటిల్‌ను గెలుచుకుంది. ఈ భారత జోడీ మే 2024లో థాయ్‌లాండ్ ఓపెన్‌ను గెలుచుకుంది.

**NSD**

------------------------

**IPL**

క్రికెట్‌లో, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వరుసగా రెండో ఏడాది కూడా ఐపీఎల్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. నిన్న రాత్రి అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌ను 5 వికెట్ల తేడాతో ఓడించి ఈ విజయాన్ని అందుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 155 పరుగులు చేసింది. వాషింగ్టన్ సుందర్ 37 బంతుల్లో 50 పరుగులతో నాటౌట్‌గా నిలిచి జట్టులో అత్యధిక స్కోరర్‌గా నిలిచాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, విరాట్ కోహ్లీ 42 బంతుల్లో 75 పరుగులతో నాటౌట్‌గా రాణించడంతో, 18 ఓవర్లలోనే ఐదు వికెట్లు కోల్పోయి 161 పరుగులు చేసి లక్ష్యాన్ని సునాయాసంగా ఛేదించింది.

**NSD**

-------------------------

**SHUKLA MP-I 01.06.2026**

**REV. PM - MYANMAR PREZ TALKS (with V/C)**

Prime Minister Narendra Modi will hold discussions with Myanmar President U Min Aung Hlaing in New Delhi today. The talks will be held on further strengthening the historical and civilisational ties between the two countries. The entire gamut of relations between Myanmar and India, including security and connectivity, will come up for discussions during the talks. National Security Advisor Ajit Doval called on the visiting dignitary in New Delhi yesterday evening. **President U Min Aung Hlaing also addressed Myanmar-India Business Forum.**

The Myanmar President arrived in Gaya, Bihar on Saturday on a five day visit to India. He is being accompanied by a high-level delegation comprising several Cabinet Ministers, senior officials and business leaders. This is his first visit to India in his current capacity. The Myanmar President will also travel to Mumbai tomorrow for business and industry interactions and site visits. A Report:

**The President of Myanmar will meet President Droupadi Murmu today evening at Rashtrapati Bhavan. He is also scheduled to visit to the Light and the Lotus: Relics of the awakened one Exhibition at Rai Pithora Cultural Complex in the national capital. The exhibhition is showcasing the revered Sacred Piprahwa Relics associated with Gautama Buddha along with significant associated antiquities. Myanmar lies at the confluence of India's Neighborhood First, Act East and MAHASAGAR policies. The official visit of President U Min Aung Hlaing to India is expected to further strengthen and deepen the multi-faceted relations between the two countries. With SUPARNA, ANUPAM MISHRA, AKASHVANI NEWS, DELHI.**

**ANUPAM/SUPARNA/0624**

**SHUKLA MP-I 01.06.2026**

**INDIA-AUSTRALIA DEFENCE MINISTERS DIALOGUE**

Defence Minister Rajnath Singh and Australian Deputy Prime Minister

and Minister for Defence Richard Marles will co-chair the second India-Australia Defence Ministers’ Dialogue in New Delhi today. The Ministry of Defence said that during the dialogue, discussions will focus on strengthening defence and security cooperation, enhancing military interoperability and industry collaboration including co-development and co-production opportunities. The meeting is expected to further strengthen bilateral defence relations, enhance strategic trust and cooperation, promote stability and security in the Indo-Pacific region and identify new areas of collaborations in defence and security.

**CB/SHIVANG/0540**

**<><><>**

Union Agriculture and Farmers Welfare Minister Shivraj Singh Chouhan will launch the Khet Bachao Abhiyan from Raisen District in Madhya Pradesh today. The month long campaign will continue till 30th of June. The focus of the campaign will be on balanced and judicious use of fertilisers, timely advice to famers in the view of weather related challenges, active participation at panchayat level and delivering the benefits of the schemes directly to the villages.

Ahead of the launch of the campaign, Mr Chouhan has spoke to Chief Ministers of all States for their participation in this campaign. The Minister also appealed to Union Ministers and other public representatives to join the initiative. He also virtually interacted with the Krishi Vigyan Kendras, ICAR institutes, agricultural universities, senior agriculture officials of Central and State governments and uirged them to take the campaign forward with public participation.

**<><><>**

West Bengal Chief Minister Suvendu Adhikari will expand his Cabinet today. Thirty-five new ministers will be inducted into the Council of Ministers. The swearing-in ceremony will take place at Lok Bhavan at 11 AM. The fresh inductions will significantly scale up the Adhikari administration, which took charge on 9th May with a core team of five cabinet ministers. With this expansion, the total strength of the state cabinet will rise to 41, strictly keeping within the constitutionally mandated 15 percent limit for the 294-member West Bengal Assembly.

**<><><>**

The notification for biennial elections to 24 seats of the Rajya Sabha

from ten States will be issued today. Four seats each in Andhra Pradesh, Gujarat and Karnataka, three seats each in Rajasthan and Madhya Pradesh, two seats in Jharkhand, and one seat each in Manipur, Meghalaya, Arunachal Pradesh and Mizoram will go to polls. Former Prime Minister and JD(S) leader H. D. Devegowda, Union Ministers and BJP leaders George Kurian and Ravneet Singh, Leader of Opposition in Rajya Sabha and Congress president Mallikarjun Kharge are among the Members who are completing their terms this month.

**<><><>**

In Maharashtra, ruling Mahayuti alliance has finalised seat-sharing formula for the upcoming Legislative Council elections to 17 seats. Under the agreement, BJP will contest 11 seats, Shiv Sena 4 seats, and Nationalist Congress Party (NCP) 2 seats.

The opposition Maha Vikas Aghadi (MVA) had earlier announced its allocation for 15 of the 17 seats, with Congress contesting 8 seats, Shiv Sena (UBT) 4 seats, and the Sharad Pawar-led NCP 3 seats. Discussions on the remaining Nashik and Nanded seats are still underway. Today is the last day for filing nominations for the Legislative Council polls.

**<><><>**

**SHUKLA MP-I 01.06.2026**

## SUMAN KALYANPUR DIES

Renowned singer Suman Kalyanpur passed away at her residence in Mumbai yesterday. She was 89. The veteran singer was known for her work in Hindi, Marathi and several other Indian languages during the golden era of film music from the 1950s to the 1970s. Born on 28th January 1937 in Dhaka, Bangladesh, her voice closely resembled that of Lata Mangeshkar, leading many listeners to mistake her songs for Lata's.

She made her Hindi film debut in the mid-1950s and went on to record hundreds of songs with legendary composers and singers, especially Mohammed Rafi. Some of her most famous songs include "Aajkal Tere Mere Pyaar Ke Charche", "Na Na Karke Pyaar" and "Tumne Pukara Aur Hum Chale Aaye". She also made a significant contribution to Marathi music.

Maharashtra Governor Jishnu Dev Varma, Chief Minister Devendra

Fadnavis, Deputy Chief Ministers Eknath Shinde and Sunetra Pawar, and Union Minister Nitin Gadkari have expressed grief over the passing of Suman Kalyanpur, highlighting her contribution to the field of music in their social media posts.

**CB/ANKITA APTE/RNU MUMBAI/0421**

**TAPAN EP II 31.05.26**

**EBOLA - RECOVERY**

The head of the World Health Organization (WHO) has announced that five patients have recovered from a rare strain of Ebola during his visit to Bunia in eastern Democratic Republic of Congo, the epicentre of the ongoing outbreak.

WHO Director-General Tedros Adhanom Ghebreyesus made the announcement while inaugurating a new Ebola treatment centre in Bunia, the capital of Ituri Province. He also emphasized the critical role of community involvement in controlling the spread of the disease.

The recoveries mark the first documented cases of confirmed Bundibugyo Ebola patients surviving during the current outbreak. According to the WHO, the latest official figures show 906 suspected cases and 223 suspected deaths linked to the outbreak. In neighbouring Uganda, authorities have confirmed nine cases and one death.

Earlier, Doctors Without Borders (MSF) warned that the virus continues to spread faster than response efforts, despite improvements in healthcare coordination and the arrival of additional aid. The organisation called for an immediate expansion of testing, quicker deployment of health workers, and uninterrupted access to essential medical supplies.

**<><><> VIKAS/PTI/1759**

**TAPAN EP II 31.05.26**

**BADMINTON- SINGAPORE OPEN 2026**

In Badminton, former world No. 1 pair Satwiksairaj Rankireddy and Chirag Shetty ended their two-year title drought after they clinched the Singapore Open BWF World Tour Super 750 title with a come-from-behind win over Indonesia's Fajar Alfian and Muhammad Fikri in the men's doubles final today.

The fourth-seeded Indian combination dominated the summit clash after losing the opening game against the third-seeded Indonesian pair to win 18-21, 21-17, 21-16 to become the first Indian doubles combination to clinch the Singapore Open 2026.

**<><><>        VIKAS/ANI/1817**

**SHUKLA                MP-II**
**01.06.2026**
**REV IPL FINAL (WITH V/C)**

In Cricket, Royal Challengers Bengaluru won their second consecutive IPL title beating Gujarat Titans by five wickets in the final match at Narendra Modi Stadium in Ahmedabad last night. BCCI President Mithun Manhas and Secretary Devajit Saikia present the coveted IPL 2026 Trophy to RCB captain Rajat Patidar. More from our correspondent:

"

**CHIRAG/NET/0622**